

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 16, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## వైద్య రంగంలో మత్తు వైద్యులదే
# కీలక పాత్ర

- మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ
- అనస్తీషియాలజిస్టు రాష్ట్ర స్థాయి సదస్సు ప్రారంభం..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వైద్య రంగంలో మత్తు వైద్యులదే కీలక పాత్ర అని మమత ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి పు జయశ్రీ తెలిపారు. శనివారం మమత ఆసుపత్రిలోని డెంటల్ కళాశాల లోని పువ్వాడ ఆడిటోరియంలో అనస్తీషియాలజిస్టు ఎనిమిదవ రాష్ట్ర స్థాయి సదస్సును పువ్వాడ జయశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ప్రస్తుతం వైద్య రంగంలో అనస్తీషియాలజిస్టు (మత్తు వైద్యులు)లదే కీలక పాత్ర అని తెలిపారు. రోగి పరిస్థితిని బట్టి వారికి ఏవిధమైన మందును అందించాలో వారికి తెలుసన్నారు. జనరల్ ఫిజిషియన్ వలే వారు కూడా వైద్య సేవలను అందిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రస్తుతం మిగతా 2లో..





## ఎమ్మెల్సీ తాతా మధు సిఫార్సుతో మంజూరైన
# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ముఖ్యమంత్రి కెసిఆర్ సాధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి చేయూతగా నిస్తుందని నిలుస్తుందని తెలిపారు. గత పాలకుల హయంలో పదివేల రూపాయలు అందించడమే గగనంగా ఉండేదని, కానీ స్వయం రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఉదారత భావంతో ప్రతి నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్సలు పొందిన వందలాది నిరుపేద అభాగ్యులకు ప్రవేటు ఆసుపత్రులలో ఖర్చు చేసిన మొత్తంలో కొంత మొత్తంలో పేదలకు చేయూతగా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేవలం కేసీఆరేనని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యుడిగా వందలాది నిరుపేదలకు మిగతా 2లో..

## ప్రయివేటు పాఠశాలలపై దాడులు
# దురదృష్టకరం

- విద్యార్థి సంఘాలు, రాజకీయ నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తాం..
- క్షణికావేశం ఇరు వర్గాలకూ నష్టదాయకమే..
- బడ్జెట్ పాఠశాలలు వ్యాపార కేంద్రాలు కావు..



- ప్రయివేటు పాఠశాలల మనుగడకు సమిష్టిగా కృషిచేస్తాం..
- కెరటం న్యూస్‌తో 'ట్రస్మా' ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామచంద్రరావు బొగ్గారపు

2వ పేజీలో..

# సెల్ఫీ విత్ జలయజ్ఞం

- ప్రాజెక్టుల సందర్శనకు భట్టి శ్రీకారం
- మరో యాత్రకు సిద్ధమవుతున్న సీఎల్పీ నేత
- ఈ నెల 25 తర్వాత కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం
- గత 60 ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పడమే ప్రధాన ఎజెండా
- బీఆర్ఎస్ హయాంలో వచ్చిన కొత్త ఆయకట్టును నిగ్గు తేల్చే ప్రయత్నం
- ఇందిరాసాగర్ నుంచి ప్రారంభం.. గోదావరి ప్రాజెక్టుల అనంతరం కృష్ణా ప్రాజెక్టుల వద్దకు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రంలోని 17 జిల్లాలు, 36 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 750 గ్రామాల్లో 109 రోజుల పాటు 1,360 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన కాంగ్రెస్ శాసనసభాపక్షం (సీఎల్పీ) నేత మల్లు భట్టి విక్రమార్క త్వరలోనే మరో రాష్ట్ర వ్యాప్త యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 60 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందన్న బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నలకు సమాధానమిచ్చే విధంగా 'సెల్ఫీ విత్ జలయజ్ఞం' పేరుతో ఆయన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను సందర్శించే కార్యక్రమం చేపడతారని గాంధీభవన్ వర్గాల సమాచారం. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఇందిరాసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర మిగతా 2లో..

## వైద్య రంగంలో మత్తు వైద్యులదే
# కీలక పాత్ర



(మొదటిపేజీ తరువాయి..)

వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వైద్య సేవలను అందించాలని ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి సదస్సును మమత వైద్య కళాశాలలో నిర్వహించడం ఎంతో అభినంద నీయమన్నారు. 25 ఏళ్ల క్రితం మమత ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించామని నాటి నుంచి నేటి వరకు అనేక మంది వైద్య విద్యను అభ్యసించి స్థిరపడ్డారని తెలుపుతూ వారంతా ప్రస్తుతం తమ కళాశాలలో ఫ్యాకల్టీగా పని చేయడం ఎంతో అభినందనీయమన్నారు. మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా వైద్య విద్య మాత్రమే కాకుండా ఫ్యాకల్టీ రంగంలో కూడా రాజీ లేకుండా వైద్య విద్యతో పాటు రోగులకు వైద్యం అందించడంలో ముందుంటున్నామని తెలిపారు. ఇండియ న్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజిస్టు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎంవి భీమేశ్వర్ మాట్లాడుతూ వైద్య రంగంలో వస్తు న్న మార్పులకు అనుగుణంగా అనస్థీషియాలజిస్టులు కూడా వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. క్రిటికల్ కేర్, ఎమర్జెన్సీ మెడిసిన్ , ఐసియు , శస్త్ర చికిత్సల్లో మత్తు వైద్యులే కీలకమన్నారు . రోగి పరిస్థితిని బట్టి మందును ఏవిధంగా ఇవ్వాలో మత్తు వైద్యులకు తెలుస్తుందన్నారు . మానవ శరీరంపై పూర్తి అవగాహన కలిగి ఉండి వారికి ఎటువంటి వైద్యం అందించాలో మత్తు వైద్యులకు తెలుసని ఆయన తెలిపారు . కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మత్తు వైద్యులు అందించిన సేవలు వెలలేనివన్నారు . ప్రస్తుతం సాధారణ వైద్యుల వలే మత్తు వైద్యులు కూడా రోగులకు వైద్య సేవలను అందిస్తున్నారని తెలిపారు . క్లిష్ట పరిస్థితుల్లో రోగిని కాపాడేది మత్తు వైద్యులేనని కానీ ఆ విషయం ఎవరికీ తెలియదని ఆయన తెలిపారు . దేశంలో మత్తు వైద్యులు వైద్య సేవలను అందించడంలో తెలంగాణ రాష్ట్రంలో ముందంజలో ఉంటారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు . రెండు దఫాలుగా రాష్ట్రస్థాయి సదస్సులకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల మమత ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు . ఈ సదస్సులో 50 మంది జాతీయ , అంతర్జాతీయ ప్రముఖ వైద్యులు తమ యొక్క అనుభవాలను అనస్థీషియా విభాగంలో వస్తున్న ఆధునిక పద్ధతులు , సాంకేతికత తదితర అంశాలపై వివరించారు . పిజి విద్యార్థులు రూపొందించిన నూతన పద్ధతులను ఈ సదస్సులో ప్రవేశపెట్టారు . సుమారు 800 మంది వైద్యులు ఈ సదస్సులో హాజరయ్యారు . అనంతరం అతిథులను ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజిస్టు ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఐఎస్ఏ జాతీయ కార్యదర్శి డాక్టర్ సుక్మిందర్ జిత్సింగ్ , ఐఎసి రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్ , సెక్రటరీ రామకృష్ణారెడ్డి , ఆర్గనైజింగ్ ఛైర్మన్ బాగం కిషన్ రావు , ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. సురేష్ , ట్రెజరర్ , కో ఛైర్మన్ రవి , ఎం. కోటేశ్వరరావు , మమత ఆసుపత్రి ప్రిన్సిపాల్ టి. అనిల్ కుమార్ , ఐఎసి నేషనల్ జిసి మెంబరు చింతల కిషన్ , పంకజ్ గుప్తా , పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్సీ తాతా మధు సిఫార్సుతో మంజూరైన
# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

(మొదటిపేజీ తరువాయి..)



ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో లక్షలాది రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా అందించడం గర్వంగా ఉందని తాతా మధుసూదన్ గారు హర్షం వ్యక్తం చేశారు. చింత నిప్పు కృష్ణ చైతన్య, ఆత్మ మాజీ చైర్మన్ వైరా ముత్యాల సత్యనారా యణ, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కారేపల్లి మండల పార్టీ అధ్య క్షులు ఉమ శంకర్, వైరా నియోజకవర్గ నాయకులు పసుపులేటి మోహన్ రావు, కట్టా కృష్ణార్జున రావు, పోట్ల శ్రీను, పోగుల శ్రీను, దేరంగుల బ్రహ్మం, చెరుకుమల్లి రవి, దుగ్గినేని శ్రీనివాస్, ముదిగొండ మండల నాయకులు మీగడ శ్రీనివాస్, బంక మల్లయ్య, పాలేరు నియోజకవర్గ నాయకులు కొప్పుల ఆంజనేయులు, మద్దెల విజయ్, చామకూరి రాజు, ఇతర నాయకులు బత్తుల వీరా రెడ్డి, సామినేని అప్పారావు పాల్గొన్నారు.

# సెల్ఫీ విత్ జలయజ్ఞం

(మొదటిపేజీ తరువాయి..)

తగోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల మీదుగా కృష్ణా నది మీద ఉన్న ప్రాజెక్టుల వరకు దాదాపు నెల రోజుల పాటు జరగనుంది. ఈనెల 25 తర్వాత భట్టి ఈ యాత్రకు శ్రీకారం చుట్టనున్నట్టు తెలుస్తోంది.

**క్షేత్రస్థాయిలో వాస్తవాల కోసమే..:** ఈ ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టి పూర్తి చేసిన ప్రాజెక్టులు, కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైనా తెలంగాణ ఏర్పాటయిన తర్వాత బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టుల వద్దకు భట్టి వెళ్లనున్నారు. సదరు ప్రాజెక్టును ఎప్పుడు ప్రారంభించారు? ఎంత ఖర్చుతో పూర్తి చేశారు? ఎన్ని ఎకరాల ఆయకట్టు లభించింది? ఎంత మంది రైతులకు లబ్ధి చేకూరింది? అనే అంశాలను ప్రజలకు వివరించనున్నారు. స్థానిక నేతలతో కలిసి ప్రాజెక్టుల వద్దకు వెళ్లి సెల్ఫీలు దిగనున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లలో కాంగ్రెస్ చేపట్టిన ప్రాజెక్టుల పట్ల వహించిన నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపడంతో పాటు వాస్తు వంగా బీఆర్ఎస్ హయాంలో వచ్చిన కొత్త ఆయకట్టు లెక్కను నిగ్గు తేల్చడమే ఎజెండాగా ఈ కార్య క్రమం చేపడుతున్నట్టు గాంధీభవన్ వర్గాలు తెలి పాయి. కాగా తన పాదయాత్ర విశేషాలను, అనుభ వాలను వివరించేందుకు గాను శనివారం భట్టి గాంధీభవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలను, రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించనున్నట్టు భట్టి 'సాక్షి'కి వెల్లడించారు.

## ప్రయివేటు పాఠశాలలపై దాడులు
# దురదృష్టకరం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రయివేటు పాఠశాలలపై దాడులు దురదృష్టకరమనీ, విద్యార్థి సంఘాలు, సామాజిక సంఘాలు, రాజకీయ నాయకులతో అనేక ఏండ్లుగా సత్సంబంధాలు కొనసాగిస్తున్నామనీ, రాబోవు రోజుల్లోనూ స్నేహపూర్వకమైన వాతావరణంతో కలిసి పనిచేద్దామని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామచంద్రరావు బొగ్గారపు అన్నారు. క్షణికావేశం ఇరు వర్గాలకూ నష్టదాయకమేననీ, బడ్జెట్ పాఠశాలలు వ్యాపార కేంద్రాలు కావనీ, ప్రయివేటు పాఠశాలల మనుగడకు సమిష్టిగా కృషిచేస్తామని అన్నారు. 'ట్రస్మా' ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామచంద్రరావు బొగ్గారపు కెరటం న్యూస్‌తో శనివారం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బడ్జెట్ పాఠశాలలుగా ఉన్నా నాణ్యమైన విద్యను అందిస్తూ పేరెంట్స్ నమ్మకాన్ని నిలబెడుతూ, విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందిస్తున్నామన్నారు. ఉత్తమమైన విద్యను అందిస్తూనే అందరికీ అందుబాటులో ఉండేలా విద్యను వ్యాపార కోణంలో చూడకుండా ఖమ్మంలోని ప్రయివేటు పాఠశాలలు దశాబ్దాలుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు. నాలుగు రోజుల కిందట ఖమ్మంలోని ఒక ప్రయివేటు స్కూల్‌లో జరిగిన ఘటన ఊహించని విధంగా క్షణికావేశంలో జరిగిందన్నారు. పెద్దలు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రతినిధుల సమక్షంలో ఈ ఘటనకు సంబంధించి స్నేహపూర్వక వాతావరణంలో చర్చించి సమస్యను పరిష్కరించామని అన్నారు. గతంలో విద్యార్థి సంఘాల నాయకులు, ప్రయివేటు స్కూల్స్ మేనేజ్‌మెంట్లు కలిసి జిల్లా తరపున కలిసి ఉద్యమించిన సందర్భాలున్నాయని రామచంద్రరావు గుర్తుచేశారు. తాజాగా జరిగిన ఘటనకు సంబంధించి వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడంలో చొరవచూపిన వామపక్షనాయకులకు, విద్యార్థి సంఘాల ప్రతినిధులకు, ట్రస్మా రాష్ట్ర, జిల్లా ప్రతినిధులకు రామచంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు. తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు సాధ్యమైనంత తక్కువకే నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమన్వయంగా ఉంటూ జిల్లా కీర్తి ప్రతిష్టలు పెరిగేలా ర్యాంకులు సాధించడంలో తమ వంతుగా కృషిచేస్తున్నామని ట్రస్మా అధ్యక్షులు బొగ్గారపు రామచంద్రరావు అన్నారు.





## బోనమెత్తిన స్మార్ట్ కిడ్జ్

# చిన్నారులు

- బోనాలతో కనువిందు చేసిన చిన్నారులు, మహిళా టీచర్లు..
- పోతురాజు విన్యాసాలతో నేత్రపర్వంగా బోనాల ఊరేగింపు..

**ఖమ్మం బ్యూరో, జూలై 15, కెరటం న్యూస్**

బోనాలతో, పోతురాజుల విన్యాసాలతో స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు శనివారం కనువిందు చేశారు. తెలంగాణ సంస్కృతిలో ప్రధాన ఘట్టమైన బోనాల వేడుకను స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో నేత్రపర్వంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు తమ తమ గృహాలనుంచి సాంప్రదాయబద్ధంగా అలంకరిం చిన బోనాలను స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు తీసుకొని వచ్చారు. పాఠశాలలో బోనాలకు సాంప్రదాయ కరంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం బోనాలను నెత్తిన పెట్టుకున్న చిన్నారులు, మహిళా టీచర్లు నగరపురవీధుల్లో బోనాల ఊరే గింపు నిర్వహించారు. పోతురాజు విన్యాసాలు , డప్పు దరువులతో ఈ ఊరేగింపు నేత్ర పర్వంగా జరిగింది. చిన్నారులతోపాటు పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్ రాణి, మహిళా టీచర్లు బోనాలతో ఈ ఊరేగింపులో భాగస్వాములయ్యారు. సమీపంలోని దేవాలయంలో బోనాలతో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. తరతరాలుగా మన తెలంగా ణలో బోనాల వేడుకలు ప్రాచీన కాలం నుంచి ఇంటింటా నిర్వహించటం జరుగుతుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల సం బరాలు ప్రతికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నా రు. బోనాల సంబరాల ప్రాధాన్యతను తెలియజే యడానికి తమ పాఠశాలలో బోనాల ఉత్సవాన్ని నిర్వహించామన్నారు. అన్ని మతాల, సాంప్రదా యాల విశిష్టతను తమ పాఠశాలలో విద్యార్థు లకు తెలియజేసేలా ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతున్నామని కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ రాణి, మహిళా టీచర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.







### భట్టిని మర్యాదపూర్వకంగా కలిసిన

## పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సిఎల్పీ నేత మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 109 రోజులు 1364 కిలో మీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకుని మొదటి సారిగా గాంధీభవన్ కి విచ్చేసిన సందర్భంగా లిభట్టి విక్రమార్కను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు,ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహ్మద్ జావేద్, పీసీసీ సభ్యులు బాలసౌ రి,పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కన్వీనర్ బుల్లెట్ బాబు,జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, జిల్లా నాయకులు మద్ది వీరారెడ్డి,పాలకుర్తి నాగేశ్వరావు,కందుల వీరబాబు,బచ్చలికూర నాగరాజు,యడవల్లి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్**

స్థానిక పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో 200 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఏలువారు గూడెం గ్రామ శివారులో శనివారం స్థానిక ఎస్సై వరాల శ్రీనివాసరావు తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా బీరోలు వైపు నుండి ఖమ్మం వెళ్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వాహనంలో ఉన్న గంజాయిని పట్టుకున్నారు. మండల పరిధిలోని పీక్యా తండకు చెందిన బానోతు వంశీ గా గుర్తించిన పోలీసులు వంశీని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఎఎస్ ఐ రాఘవరావు, కానిస్టేబుల్ వీరస్వామి, ఎల్ వెంకటేశ్వర్లు, ఉపేందర్ పాల్గొన్నారు.



### వెలుగుమట్ల భూములు ఆక్రమిస్తే

# కఠిన చర్యలు: కలెక్టర్



**ఖమ్మం, జూలై 15-కెరటం న్యూస్:**

ఖమ్మం అర్బన్ మండలంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల ఆక్రమణలు సహించేది లేదని, కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వెలుగుమట్ల లో సర్వే నెంబర్ 147, 148, 149 లలో భూదాన్ భూములు ఉన్నట్లు అన్నారు. ఒకరిద్దరు దళారులు అమాయక పేద ప్రజల నుండి డబ్బులు వసూలు చేసి, వారిని భూదాన్, పరిసర పట్టా భూముల ఆక్రమణకు ఉసిగొల్పుతున్నట్లు, వారిని మోసం చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. దళారులు ఒక్కొక్కరి నుండి రూ.40వేల నుండి లక్ష వరకు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. ఖమ్మం నుండే కాక సూర్యాపేట, తల్లాడ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలచే భూ ఆక్రమణలు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం భూ ఆక్రమణ చేసి, 300 షెడ్లు వేయగా, అన్నింటిని కూల్చివేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలెవ్వరు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, భూ ఆక్రమణలపై కఠిన చర్యలు వుంటాయని, భూ ఆక్రమణదారులు, ప్రోత్సహించిన వారిపై భూ ఆక్రమణ, క్రిమినల్ కేసులతో పాటు పిడి యాక్ట్ నమోదు చేస్తామని కలెక్టర్ అన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు

# పరిష్కరించండి



**ఖమ్మం రూరల్-కెరటం న్యూస్**

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత పది రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగుల,కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెల్దారుపల్లి సర్పంచ్ సిద్ధినేని కోటయ్య,బారుగూడెం సర్పంచ్ పల్లెర్ల పాండయ్య అన్నారు. మండలంలోని జలగం నగర్‌లోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని కోటయ్య, పాండయ్యలు శనివారం సందర్శించి సమ్మెకు తమ సంపూర్ణ మద్దతును, సంఘీభావాన్ని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు వంటావార్పు నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దినేని కోటయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయితీ కార్మికుల చేస్తున్న సేవలు అమోఘమని,గత పది రోజులు నుంచి పంచాయతీ సిబ్బంది సమ్మెలో ఉండటంతో గ్రామాల్లో పారిశుధ్యం ఎక్కడికక్కడ పేరుకు పోయిందని,గ్రామాల్లో అ పని చేసేందుకు ఎవరు ముందుకు రావడంలేదని తెలిపారు.అతి తక్కువ వేతనంతో గ్రామాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు,ఇళ్ల స్థలాలు, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, పారిశుధ్యం ఎక్కడికక్కడే తిష్ట వేసిందని, ప్రభుత్వం త్వరగా స్పందించి పంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.లేనిపక్షంలో ప్రజలు వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సమ్మెకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమళ్ళపల్లి మోహన్ రావు,పాలేరు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి సంఘీభావం తెలిపారు.

**జిపి వర్కర్ల సమస్యలు పరిష్కరించండి-సిపిఎం**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని కాచిరాజుగూడెంలో సీపీఎం నాయకులు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొన్నం వెంకటరమణ,మాజీ సర్పంచ్ అద్దంకి తిరుమలయ్య,నాయకులు కారుమంచి గురవయ్య,పొన్నం మురళి,షేక్.సైదులు, షేక్.సైదాబీ,పొన్నం భాస్కరరావు,యల్ది వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 17వ తేదీన నిరసన దీక్ష, ధర్నాను

# జయప్రదం చేయండి: యూటీఎఫ్

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

తెలంగాణలోని గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పైన జులై 17న జరిగే జిల్లా కేంద్రం నిరసన ధర్నాను విజయవంతం చేయాలని వారు ఈ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయులందరూ టీఎస్ యూటీఎఫ్ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరం సెలవు అని చూడకుండా దూర భారం అని ఆలోచించకుండా ఖమ్మం పాత కలెక్టరేట్ జిల్లా కేంద్రం ధర్నా చౌక్ లోజరిగే నిరసన దీక్ష,ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీఆర్సీ కమిటీని నియమించాలని, ఐఆర్ ను వెంటనే ప్రకటించాలని, బదిలీలు, పదోన్నతులు షెడ్యూలును ప్రకటించాలని, కేర్ టేకర్,డిప్యూటీ వార్డెన్ లను నియమించి ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీలనుడిల నుండీ మినహాయించలని,ఆదివారం మరియు పండుగ రోజుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వీక్ ఆఫ్ వర్తింపజేయాలని,ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్, స్టాఫ్ నర్సులకు ప్రమోషన్ చానల్ కల్పించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కాంట్రాక్ట్, గెస్ట్, పార్ట్ టైమ్, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే మరియు 12 నెలల జీతాలు ఇవ్వాలని,విద్యార్థుల మెస్ చార్జీల పెంపు ఉత్తర్వుల ను ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో టీఎస్ యూటీ ఎఫ్ కొణిజర్ల మండల ప్రధాన కార్యదర్శి రమణ, అధ్యక్షులు షేక్ లాల్ సైద్. సోమ్లా, కృష్ణారావు, పాల్గొన్నారు.







## పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో

# హెల్త్ కార్డ్స్ పంపిణీ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల చర్చ్ పాస్టర్స్ కు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు హామీ మేరకు మమత ఆసుపత్రిలో ఉచిత వైద్యం నిమిత్తం 85 మంది చర్చ్ పాస్టర్ కు హెల్త్ కార్డ్స్ ను శనివారం వీడీఓస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. ఆయా హెల్త్ కార్డ్స్‌ను సుడా చైర్మన్ విజయ్ కుమార్, మంత్రి పీఏ రవి కిరణ్, మండల నాయకులు మందడపు నర్సింహారావు, రఘునాథపాలెం మండల పాస్టర్ కమిటీ చైర్మన్ మంద సంజీవరావు తదితరులు పంపిణి చేశారు. మమత ఆసుపత్రిలో పాస్టర్స్ కు ఉచిత వైద్య సేవలు అందించాలని ఇటీవలే పాస్టర్స్ కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించిన మంత్రి పువ్వాడ అందుకు అంగీకరించి మమత ఆసుపత్రిలో ఉచిత వైద్యం కోసం హెల్త్ కార్డ్స్ ను మంజూరు చేశారని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం వైద్యం అత్యంత ఖరీదు అయిందని, సామాన్యులు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేసుకునే పరిస్థితి లేదని పాస్టర్స్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని సానుకూలంగా స్పందించి మమత ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించేందుకు ముందుకు వచ్చిన పువ్వాడ ఫౌండేషన్, ఆసుపత్రి చైర్మన్, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారికి పాస్టర్స్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్స్ జాన్ కాంతారావు, రత్నం, తిమోతి , ఇమ్మనియల్, లాజర్, సామియేలు తదితరులు ఉన్నారు.

## పంచాయతీ సిబ్బంది సమస్యలు

# పరిష్కరించాలి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గ్రామపంచాయతీ సిబ్బందికి సంబంధించిన న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు జరుగుతున్న నిరవధిక సమ్మెను విర మింప జేయాలని ఉద్యోగుల, ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి.కృష్ణ మోహన్ ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో కోరారు. తెలంగాణలో 12, 769 గ్రామ పంచాయతీల్లో 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది స్వీపర్లుగా, పారిశుద్ధ్య కార్మికులుగా, పంప్ ఆపరేటర్లుగా, డ్రైవ ర్లుగా, ఎలక్ట్రీషియన్లుగా, కారోబార్లుగా, బిల్ కలెక్టర్లుగా వివిధ కేటగిరిల్లో పనిచేస్తున్నారని, వారంతా ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెంది న పేదలేనని పేర్కొన్నారు. వారి ఆరోగ్యాలను కూడా లెక్క చేయకుండా గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని వివరించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వారి సమస్యలను పరిష్కరించాలంటూ అధికారులకు సమ్మె నోటీసును ఇచ్చారని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో జేఏసీ ఆధ్వర్యంలో జులై ఆరు నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ్య పనులన్నీ నిలిచిపోయి గ్రామాలు చెత్తా, చెదారం, దుర్గంధంతో కంపు కొడుతున్నాయని పేర్కొన్నారు. వర్షాకాలం కాబట్టి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని వివరించారు. గత్యంతరం లేక స్వయంగా సర్పంచ్‌లే చెత్త సేకరణ లాంటి పనులు చేసే దుస్థితి వచ్చిందని తెలిపారు. ప్రజల ఇబ్బందులను గమనించి కొన్ని గ్రామపంచాయతీ పాలక మండళ్లు వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని తీర్మానాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక్కరి పేరుతో వచ్చే రూ.8, 500ల అతి తక్కువ వేతనాన్ని ఇద్దరు ముగ్గరు సిబ్బంది పంచుకుంటున్నారని వివరించారు. ఈ క్రమంలో తక్కువ వేతనంతో, అత్యంత దీనస్థితిలో వారు బతుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారికి కనీస వేతనం, పీఎఫ్, ఆరోగ్య బీమా, గ్రాట్యూటీ, సెలవులు, గుర్తింపు కార్డుల సౌకర్యం లేదని తెలిపారు. చనిపోయిన సిబ్బందికి కనీసం అంత్యక్రియల ఖర్చు, ఆర్థిక సహాయం కూడా అందించడం లేదని పేర్కొన్నా రు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిం చి వారికి న్యాయం చేస్తుందని ఎంతో ఆశతో చాలా కాలంగా ఎదురుచూస్తున్నారని సీఎంకు తెలిపారు. ఎండనక వాననకా పగలు రాత్రి తేడా లేకుండా నిరంతరం వ్యర్థాల మధ్య శ్ర మించే జి.పి కార్మికుల ఆక్రందన విని, సమస్యల తీవ్రత రీత్యా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలని వి.కృష్ణ మోహన్ కోరారు.

గతంలో 46రోజుల ఆందోళనతో మంత్రి, అధికారులు జేఏసీతో చర్చలు జరిపి, పలు సమస్యలను పరిష్కారిస్తామంటూ ప్రభుత్వం తరుపున హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీలు ఏ ఒక్కటి అమలు కానందువల్లే తిరిగి సమ్మెలోకి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.చట్టబద్దంగా, న్యాయ సమ్మతంతో కార్మికులు తమ హక్కులు సాధించుకునేందుకు, సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్నారని, స్వచ్ఛ తెలంగాణ కోసం నిరంతరాయంగా కష్టపడుతున్న కార్మికులకు కనీసం గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేని దుస్థి తిలో ఈ ప్రభుత్వం ఉందా? అని పలువురు అడుగుతుంటే బాధేస్తున్నదని పేర్కొన్నారు.

8 గంటల పని దినాన్ని అమలు చేసి వారాంతపు, పండుగలు, జాతీయ సెలవు దినాల అమలుకు చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేసి, గ్రామ పంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరారు. పీఆర్సీలో నిర్ణయించిన మినిమన్ బేసిక్‌ను వేతనంగా చెల్లించాలని, ఆలోపు జీవో నెం.60 ప్రకారం వేతనాలివ్వాలని కోరారు.





# ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్ రైట్

## టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. మద్ది శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** భరత దేశంలోనే, మొదటి సారిగా ఉచిత విద్యుత్ 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చిన ఘనత, కాంగ్రెస్ పార్టీదని, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. మద్ది శ్రీనివాస్ రెడ్డి, గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఉచిత విద్యుత్ మీద మాట్లాడే అర్హత బి ఆర్ ఎస్ పార్టీ కి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి రైతు పక్షపాతి అని, ఆనాడు డా వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి ఏక కాలంలో రైతులకు ఋణ మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అన్నారు. రైతులకు చాలా రకాల సబ్సిడీలు ఇచ్చి, కాంగ్రెస్ రైతును రాజును చేసిందన్నారు. ఆనాడు చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జిల పెంపుదలను, విద్యుత్ కోతలను నిరసిస్తూ, ఆనాడు వై ఎస్ నిరాహార దీక్షకు దిగితే, చంద్రబాబు దగ్గర రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కి సలహాదారుగా ఏమి మాట్లాడకుండా ఉండి, ఈ రోజు మా నాయకులు రేవంత్ రెడ్డి గారి మాటలను వక్రీకరించటం తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు. ఆనాడు బషీర్ బాగ్ లో రైతులపై కాల్పులు జరుపుతుంటే, మీరు డిప్యూటీ స్పీకర్ గా ఉన్న కెసిఆర్ ఏమి చేసారన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్స్ లో లైన్ క్లియర్ రిజిస్టర్స్ ను పరిశీలిస్తే, మీరు 10, 11 గంటలు కూడా విద్యుత్ ఇవ్వడం లేదని చాలా చోట్ల రికార్డ్ లే తెలియజేస్తున్నాయన్నారు. సెప్టెంబర్, 17 న కాంగ్రెస్ పార్టీ ప్రకటించబోవు మేనిఫెస్టో లో రైతులకు ఉచిత విద్యుత్ అంశం ఉంటుందని, రేవంత్ రెడ్డి గారు తెలియజేసారన్నారు . ఇది బి ఆర్ ఎస్ చేస్తున్న అనవసర రాద్ధాంతం అని, ఈ ద్యాస పాలన మీద, ప్రజా సంక్షేమం మీద పెడితే బాగుంటుందన్నారు.

ప్రెస్‌మీట్‌లో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధులు సంకెపల్లి సుధీర్ రెడ్డి, మేడం బాల కృష్ణ, వెంకట రమణ, మీడియా కో ఆర్డినేటర్ వచన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తాజ్ మహల్ సందర్శన

## విజయవంతంగా కొనసాగుతున్న ప్రజా ప్రతినిధుల విజ్ఞాన స్టడీ టూర్

**ఢిల్లీ బ్యూరో, జూలై 15, కెరటం న్యూస్** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నిర్దేశకత్వం...నేతృత్వంలో నామ ఆహ్వానం మేరకు విజ్ఞాన యాత్రలో భాగంగా న్యూఢిల్లి వెళ్లిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా ప్రతినిధుల విజ్ఞాన యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం వివిధ చారిత్రక ప్రదేశాలను తిలకించారు. ఈ సందర్భంగా తాజ్ మహల్, రెడ్ పోర్ట్ తదితర చారిత్రక కట్టడాలను సందర్శించి, విజ్ఞాన విషయాలను తెలుసుకున్నారు. ఆదివారం మరికొన్ని చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారని ఎంపీ క్యాంప్ కార్యాలయం తెలిపింది. ఈ విజ్ఞాన యాత్రలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు (పాల్వంచ), సొసైటీ అధ్యక్షులు మండే వీర హన్మంతరావు, అన్నపురెడ్డిపల్లి అశ్వారావుపేట, దమ్మపేట, పాల్వంచ, చంద్రుగొండ, , లక్ష్మీదేవిపల్లి, ములకలపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, బండి పుల్లారావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, పూసల విశ్వనాథం,మల్లెల శ్రీరామ్మూర్తి, మంతపురి రాజుగౌడ్, దారా వెంకటేశ్వరరావు, కొట్టి వెంకటేశ్వరరావు, మోరంపూడి అప్పారావు, జెట్పీటీసీలు పైడి వెంకటేశ్వరరావు( దమ్మపేట ) , బరపాటి వాసుదేవరావు (పాల్వంచ), భరత లాలమ్మ, భరత రాంబాబు, భరత లాస్యశ్రీ (అన్నపురెడ్డిపల్లి), జెట్పీ కో ఆప్షన్ సయ్యద్ రసూల్, ఎంపీపీ లు జల్లేపల్లి శ్రీరామ్మూర్తి( అశ్వారావుపేట ) , మేడి సరస్వతి ( పాల్వంచ), మట్ల నాగమణి( ములకలపల్లి, భూక్యా సోన ( లక్ష్మీదేవిపల్లి ) , భూక్యా బాలాజీ , పాయం లలిత , సున్నం ప్రసాద్ ( అన్నపురెడ్డిపల్లి) , సోయం ప్రసాద్ ( దమ్మపేట) విజ్ఞాన యాత్రలో ఉన్నారు.





# కరపత్రాలు పంపిణీ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్** తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 23 ఖమ్మం లో జరుగు విద్యార్థి సింహ గర్జన సభను విజయవంతం చేయడానికి కరపత్రాలను సంక్షేమ హాస్టల్స్ లో విడుదల చేస్తున్న టీ ఎస్ ఎస్ ఏ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దా మల్ల సత్యం కరపత్రాల అనంతరం వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వారి సౌభాగ్యం కోసం కొత్త సెక్రటేరియట్లను కడతారు కొత్త కలెక్టరేట్లను కడతారు ఇంకా మరెన్నో ప్రాజెక్టులు కడతారు కానీ తరతరాలుగా ఏదైతే మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు సమాజంలో విద్య చాలా ముఖ్యమైనదని దానికోసం ప్రభుత్వాలు ఎంతైనా ఖర్చు చెయ్యాలి తగిన చర్యలు తీసుకోవాలని రాజ్యాంగం ప్రకారం విద్య హక్కు చట్టం ప్రకారం పాఠశాలలకు సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు పడుతున్న బాధలు ఈ అధికార పార్టీ గాని ప్రభుత్వాన్ని గాని ఏమాత్రం కనబడట్లేదు ఇప్పటికైనా మేలుకొని గురుకులాలకు వెంటనే సొంత భవనాలకై నిధులు విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ తలపెట్టిన సంక్షేమ హాస్టల్ల బాగుకై ఆగస్టు 23న ఖమ్మంలో నిర్వహించు సభ ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఇకనైనా మేలుకొని సంక్షేమ బడ్జెట్ను పక్కాగా గురుకులాలకు సొంత భవనాలకే కేటాయించి బీసీ మైనార్టీ ఎస్సీ ఎస్టి గురుకులాల భవనాలకు శంకుస్థాపన చేయాలని గౌరవ ప్రభుత్వానికి తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ తెలియపరుస్తుంది విద్యార్థులతో మాట్లాడుతూ ఇంకా అనేకమైన మౌలిక వసతులకై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని టి ఎస్ ఎస్ ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# జిపి వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- **సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

**నేలకొండపల్లి:** గ్రామ పంచాయతీ సిబ్బందినీ పర్మినెంట్ చేయాలనీ, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. శనివారం జిపి వర్కర్ల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ సంఘీభావం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్స్ ను పెర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పి.ఆర్.సి.లో నిర్ణయించిన కనీస వేతనం రూ. 19,000/- లు వేతనం చెల్లించాలని, ఆ లోపు జీవో నెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600/-లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19,500/-లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలన్నారు. జీవో నెం.51 ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం, ఇన్సూరెన్స్ పథకాన్ని రూ.5 లక్షలకు పెంచాలన్నారు. ఆదాయమున్న పంచాయితీలలో వేతనాల పెంపుకు అనుమతివ్వాలన్నారు. పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ ప్రమాద బీమా, గ్రాట్యూటీ, గుర్తింపు కార్డులు, ఇవ్వాలన్నారు. 8 గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేసి జిపి కార్మికులకు అన్ని కార్మికచట్టాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరావు, పార్టీ డివిజన్ కార్యదర్శి సి వై పుల్లయ్య, ఇఫ్ట్ జిల్లా కార్యదర్శి జి రామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, రెంటాల యాదగిరి, మోలుగూరి వెంకటేశ్వర్లు, రహ్మతుల్లాహ, స్వీపర్ల సంఘం నాయకులు ఖాదర్, మండల కార్యదర్శి చిర్రా భిక్షం, మండల నాయకులు దామళ్ల రామదాసు, పగిడికత్తుల భారతమ్మ, లక్కం సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటికి పదవీయోగంపై హర్షం

## క్యాంపు కార్యాలయంలో బాణసంచా పేల్చి సంబురాలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి ఆ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ టీపీసీసీ కో ఛైర్మన్ గా పదవి బాధ్యతలు కట్టబెట్టడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జై కాంగ్రెస్ జై పొంగులేటి నినాదాలు చేస్తూ బాణసంచాలను పేల్చారు. ఈ సందర్భంగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి కేక్ కట్ చేసి సంబురాలను ప్రారంభించారు.

